సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,13 ఫిబ్రవరి 2025


# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు మిలీషియా కమాండర్



చింతూరు, మేజర్ న్యూస్ : సిపిఐ (మావోయిస్టు) పార్టీ మిలిషియా కమాండర్ కారం సంతు బుధవారం చింతూరు పోలీసులు ఎదుట లొంగిపోయాడు. ఈ సందర్భంగా ఓఎస్డి జగదీష్ ఆడహల్లి మాట్లాడుతూ చత్తీస్‌గఢ్‌లోని సుకుమ జిల్లా కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మైథా పంచాయతీలోని దుర్మ గ్రామానికి చెందిన సంతు గత ఐదు సంవత్సరాలుగా మావోయిస్టు మలీషియా సభ్యుడుగా పనిచేస్తున్నాడని, ఇటివలె అతని మలీషియా కమాండర్‌గా బాధ్యతలు అప్పగించారని వారు వివరించారు. 2023లో వెలి పోచ్చా గ్రామంలో రెండు టాటా మ్యాజిక్‌లను దగ్ధం చేసిన ఘటలో ఇతను పాల్గొన్నాడని, అదే సమయంలో పోలీసులు వస్తే ఐ.ఈ.డి.లను అమర్చి హతమార్చాలని వ్యూహరచన చేశారని, అందులో పాల్గొన్నాడని, ధర్మవరం సిఆర్పిఎఫ్ క్యాంప్‌పై దాడి చేసిన ఘటనలో మావోయిస్టులకు సహకరించినట్టు పోలీసులు తెలిపారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి, పోలీసుల గస్తీ పెరగడంతో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, స్వేచ్ఛగా తిరగలేక ప్రాణభయంతో బిక్కుబిక్కుమనాల్సి వస్తుందని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవడం కోసం లొంగిపోయినట్టు పోలీసులు ప్రకటించారు. పోలీసుల నుంచి అతనికి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని, ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని రాయితీలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, చింతూరు సిఐ దుర్గాప్రసాద్ సిఆర్పి ఎఫ్ కమాండర్ దివాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏఓఐ పార్లమెంట్ మార్చ్ విజయవంతం

**- పాల్గొన్న ఏజెంట్లకు ధన్యవాదాలు తెలియజేసిన టీం తణుకు**
**- 100% ఎఫ్డిఐల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని**
**- ఏజెంట్లకు ఉపాధి రక్షణకు చట్టం చేయాలని**
**- ఎఫ్డిఐలతో ఎల్ఐసి ఉసురు తీయద్దని పార్లమెంట్ మార్చ్‌లో ఎల్ఐసి ఏఓఐ ఏజెంట్లు డిమాండ్**



**పెరవలి, మేజర్‌న్యూస్ :** "వెలుగుతున్న దీపానికి రెండు చేతులు" రక్షణగా ఉన్న చిహ్నంతో నెలకొల్పిన జీవిత బీమా సంస్థ కుటుంబ పోషకుల మరణానంతరం దేశంలోని ఏ కుటుంబం వీధిని పడకుండా ఉండేందుకు తాము రక్షణగా ఉంటామంటూ నెలకొల్పబడ్డ ఎల్ఐసి ఇప్పటివరకు దేశ ప్రజలకు అదే విధంగా సేవ చేస్తుందని అయితే ప్రస్తుతం ఎల్ఐసిని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో నిర్వీర్యం చేయడానికి చూస్తున్నారని దానికి వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్లు పార్లమెంట్ మార్గ్ లో భారీ మార్చ్ ని నిర్వహించారని ఈ మార్చ్ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఏజెంట్ మిత్రులకు ధన్యవాదాలు అని తణుకు ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ సలాది ఉదయభాస్కరరావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసి ఏజెంట్లు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఎల్ఐసి ఏఓఐ పిలుపుమేరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చిన బీమా ఏజెంట్లు మంగళవారం పార్లమెంట్ మార్గ్ లో మార్చ్ నిర్వహించారు. ఎల్ఐసి ఏజెంట్ల పోరాటానికి ఎంపీలు బికాస్ రంజన్ బట్టాచార్య, జాన్ బ్రిటాస్, వి శివదాసన్, చామల కిరణ్ కుమార్ రెడ్డిలు సంఘీభావం తెలియజేశారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, ఎల్ఐసి ఏఓఐ అధ్యక్షులు సుజిత్ కుమార్ బోస్ తదితరులు ప్రసంగించారు. ఎల్ఐసి లోకి 100% ఎఫ్ డిఐలు ఆహ్వానిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తపన్ సేన్ డిమాండ్ చేశారని వారు గుర్తు చేశారు. ఎల్ఐసి ఇప్పుడు కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని దేశాభివృద్ధితో ముడిపడిన రంగంగా అభివృద్ధి చెంది అటు లబ్ధిదారుల కుటుంబాలకు చేయూతని అందిస్తూ ఇటు దేశ ప్రగతిలోనూ తనదైన ముద్ర వేసిందని ఇప్పుడు కేంద్రంలోని పెద్దలకు ఈ విషయం గుర్తుకు రావటం లేదని ఎఫ్ డిఐలకు తలుపులు బార్ల తెరిచారు అంటూ సమావేశంలో తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారని వారు అన్నారు. 1938లో నిర్ణయించిన కమిషన్ నే ఏజెంట్లకు ఇప్పటికీ ఇస్తున్నారని దీనినీ పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఎల్ఐసి పాలసీదారుల మధ్య లావాదేవీలను ఆదాయ పన్ను, జిఎస్టి నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లోన్లపై వడ్డీ రేట్లు తగ్గించాలని కోరారు. ఏజెంట్లకు ఉపాధి, రక్షణ కల్పించడానికి పార్లమెంట్లో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి ని ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**- ఏజెంట్లకు ఉపాధి, భద్రత కల్పించాలి: సుర్జిత్**

దేశంలో ఉన్న 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లకు ఉపాధి, భద్రత కల్పించాలని ఎల్ఐసి ఏఓఐ అధ్యక్షులు సుజిత్ డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి గతంలోనే సిపిఎం ఎంపీ బాసుదేవా ఆచార్య పార్లమెంట్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశ పెట్టారని ఆయన గుర్తు చేశారు. దీనిపై చర్చ చేపట్టి ఆమోదించాలని కోరారు. అలాగే ఎల్ఐసి పాలసీ తీసుకునే వయోపరిమితి 50 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు పెంచాలన్నారు. సిఐటియు కోశాధికారి ఎం సాయిబాబా, కార్యదర్శి కే ఉమేష్, మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లు సమస్యల పరిష్కారం కోసం కేంద్ర కార్మిక సంఘాల ఆందోళనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా పోరాడితేనే సర్కార్ మెడలు వంచగలమని పేర్కొన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీమా చట్ట సవరణలు పునర్ పరిశీలన కోసం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాసినట్లు తెలియజేశారు. భీమా చట్టం 1938లో సెక్షన్ 42 (2) కి ప్రతిపాదించిన సవరణలు పునఃపరిశీలించాలని తాను ఇప్పటికే కోరానని ఎల్ఐసి ఉద్యోగుల, ఏజెంట్ల, పాలసీదారుల, ప్రయోజనాలను భీమారంగం స్థిరత్వాన్ని కాపాడాలని సదుద్దేశంతో సవరణలు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తాను సూచించానన్నారు.

ఎల్ఐసి గత 68 సంవత్సరాలుగా ఏజెంట్లు నియామకం, శిక్షణ, ద్వారా బలాన్ని పెంచుకుందన్నారు. ఇతర భీమా కంపెనీలకు ఉత్పత్తులను విక్రయించడానికి ఎల్ఐసి ఏజెంట్లను అనుమతించడం ద్వారా విశ్వసనీయతను గణనీయంగా దెబ్బతీస్తుందని మంత్రికిత లియజేశానన్నారు. ఇది ఎల్ఐసి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ప్రధాన కార్యదర్శి పిజి దిలీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ మంజునాథ్, అఖిలభారత ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ ఏ సంపత్, ఏవి బెల్రిమిన్, సోమనాథ్ భట్టాచార్య, ఎం సెల్వరాజ్, ప్రణవ శర్మ, మనోరంజన్ సర్కార్, గౌరీ నంది, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సావిత్రి, పిఎం సుధాకర్, పి ఎల్ నరసింహారావు, విశ్వేశ్వరరావు, కోటేశ్వరరావు, రవికిషోర్, పాండురంగారెడ్డి, రవిరామకృష్ణ, గోపాలకృష్ణ, పోలిశెట్టిశ్రీను, రవికుమార్, తెలంగాణకు చెందిన తన్నీరు కుమార్, రామ్ నరసయ్య, టి శ్రీనివాస్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ నవీన్ చంద్ తదితరులు పాల్గొన్నారు అన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలు కోర్చి ఢిల్లీ లో పార్లమెంట్ మార్గ్ మార్చ్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఎల్ఐసి ఏజెంట్ మిత్రులకి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం గన్నవరం మండలం, వీరపనేనిగూడెంకు చెందిన బత్తుల నాగ శివ లిఖిత, వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు మెర్లపాలెం విద్యార్థులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** నెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఈతకోట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలలో మెర్లపాలెం విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. అండర్ 19 జూనియర్ బాయ్స్ విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న పెదగోపు బాలసురేష్, అనిల్ కుమార్, అత్తిలి హర్షవర్ధన, వెంకటరమణ; జూనియర్ గర్ల్స్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న చింతల అనూష, రంకిరెడ్డి కళ్యాణి రేవతి, బొలిశెట్టి ఇందు, 8వ తరగతి చదువుతున్న తోట మహాలక్ష్మి లు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపీ కావడం పట్ల గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిర్ల శ్రీహరి, గ్రామ ఎస్ఎంసి చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ, నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## వైయస్సార్సీపి నగర అధ్యక్షురాలిగా సుంకర శివప్రసన్న

**- మూడవసారి నియామకం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి కాకినాడ నగర అధ్యక్షురాలిగా మాజీ మేయర్ సుంకర శివప్రసన్న నియమితుల య్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదంతో పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఈ నియామకాన్ని ప్రకటించింది. 2022 నుంచి ఆమె వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. మూడవసారి ఆమెను ఈ పదవిలో కొనసాగిస్తూ పార్టీ అధిష్టానం అదేశాలిచ్చింది. పార్టీ నగర అధ్యక్షురాలిగా మూడోసారి తనకు అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ... తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్థానని.. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అండగా పోరాడతానన్నారు. వైఎస్ఆర్సిపి కాకినాడ నగర అధ్యక్షురాలిగా నియమితులైన సుంకర శివ ప్రసన్నను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు భరోసా అవగాహన కార్యక్రమం



**చింతూరు, మేజర్ న్యూస్ :** గుండె వ్యాధులపై ప్రజలకు మరియు ఆశ వర్కర్స్‌కి డా. సాయి కిషోర్ రెడ్డి (ఫిజీసియన్) బుధవారం అవగాహన కల్పించడం జరిగింది. గుండెకు సంబంధించిన ఇబ్బంది ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూపరింటెండెంట్ డా. ఎం.వి.కోటిరెడ్డి తెలిపారు. గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలు, అలాగే తక్షణమే అందించే వైద్య సేవలపై ఆయన రోగులకు, ప్రజలకు మరియు ఆశ వర్కర్స్‌కి అవగాహన కల్పించారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్టెమి పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులలో గుండె నొప్పి వచ్చినవారికి గంట వ్యవధిలో అందించే రూ. నలభై ఐదు వేల విలువైన ఇంజక్షన్‌ను చింతూరు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ సమాచారాన్ని ప్రతీ ఒక్కరూ మీ మీ గ్రామస్తులకు కూడ తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. సాయి కిషోర్ రెడ్డి (ఫిజిషియన్), డా.శశికళ (గైనకాలజిస్ట్), డా.శ్రీహర్ష (పెడియాట్రీషియన్), డా. స్పందన, కుమారి (హెడ్ నర్స్), ఆశ వర్కర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి లయన్స్ చేయూత - ఆర్.సి. వాణిశ్రీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి ద్వారా లబ్ధి పొందే మహిళల లయన్స్ క్లబ్ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని రీజినల్ చైర్ పర్సన్ 4 ముదునూరి వాణిశ్రీ అన్నారు. శ్రీ స్నేహ చందనం రీజనల్ లయన్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాలను రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను ఆమె లాంచనంగా స్థానిక చిత్ర ట్రేడర్స్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్‌ను మహిళలకు అందజేస్తూ స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షను వ్యక్తం చేశారు. తన రీజియన్ పరిధిలో ఉన్న రాజమహేంద్రవరం లయన్స్‌క్లబ్ గత ఆరు మాసాల కాలంలో సుమారు 1000 కి పైగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అనేక అవార్డులను కూడా కైవసం చేసుకున్నారని వాణిశ్రీ గుర్తు చేశారు. ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ గౌరవ ప్రతిష్టలను పెంచడంలో క్లబ్ అధ్యక్షులు గుప్త అందరినీ కలుపుకుంటూ "లయనిజానికి " అంకితమయ్యారని కొనియాడారు. క్రీడా, విద్య, వైద్య, అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రయాణికులకు అవసరమైన బస్సు షెల్టర్ల నిర్మాణంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాక క్లబ్ సభ్యులు అందరినీ భాగస్వామ్యం చేయడమే ఇందుకు నిదర్శనమని రీజనల్ చైర్ పర్సన్ వాణిశ్రీ ప్రస్తావించారు.


క్లబ్ అధ్యక్షులు గుప్త మాట్లాడుతూ రీజనల్ చైర్ పర్సన్ ముదునూరి వాణిశ్రీ సహకారంతో ఈ కుట్టు మిషన్ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. కాకినాడకు చెందిన పాలూరి అమూల్య రుక్మిణికి స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగంగా కుట్టు మిషన్ని అందజేయడం జరిగిందని అన్నారు. క్లబ్‌లో ఉన్న సీనియర్ సభ్యులతోపాటు అందరూ సభ్యులు సహకరించడం వల్లే గత ఆరు మాసాల కాలంలో 1000కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి రీజనల్ కాన్ఫరెన్స్ లో 20 ఉత్తమ అవార్డులను కైవసం చేసుకున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు, క్లబ్ అడ్మిన్ గ్రంధి వసంతకుమారి, క్లబ్ కార్యదర్శి వెన్న కుమారస్వామి, కోశాధికారి వి.రాఘవరావు, తుంగమణి యాతగిరి మద్వేష్ తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక గొడారిగుంట పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకర్ వాటర్ ప్లాంట్‌ను శాసనసభ్యులు పంతం నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వాటర్ ప్లాంట్ల ద్వారా ఆరోగ్యకర మంచినీటివి ప్రజలకు అందించడానికి ఎంతో అవకాశం ఉంటుందని, యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. వాటర్ ప్లాంట్ పనితీరును వివరంగా ఎమ్మెల్యే పంతం అడిగి తెలుసుకున్నారు. శ్రీకర్ వాటర్ ప్లాంట్ అధినేత పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా రక్షిత మంచినీటి సరఫరాకు కృషి చేస్తున్నామని, సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా అది తక్కువ ధరకే మంచినీటిని అందిస్తున్నామన్నారు. పెద్దల సహాయ సహకారాలతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అందరూ ప్రోత్సహించాల్సిందిగా పిల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంకె శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు వాసంశెట్టి భీమరాజు, కార్యదర్శి మేడిశెట్టి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు ఇళ్ల నారాయణమూర్తి తో పాటు జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్షిత మంచినీటి పథక ఏర్పాటుకు కృషి చేసిన పిల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అభినందించారు.

# ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు




కాకినాడ, మేజర్ న్యూస్ : మహాదాత, ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ వేంకటేశ్వర రెస్ ఇండస్ట్రీస్, సప్తగిరి హ్యాచరీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ప్రముఖులు, అభిమానులు నడుమ అత్యంత వైభవంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి సతీష్ యువసేన ఆధ్వర్యంలో సుమారు 200 మందిచే మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సత్తి సుబ్బారెడ్డి ఒక వ్యాపారవేత్తగా తాను ఎదగడమే కాకుండా ఎంతోమందికి చేయూతనిస్తూ పైకి తీసుకువచ్చారు, అలాగే ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేసి అందరికీ మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంతో దూరం నుండి పనులు మానుకొని తనపై అభిమానంతో వచ్చినందుకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నల్లమిల్లి బుచ్చిరెడ్డి, ఎన్.మాచారెడ్డి, కె.పి. రెడ్డి, ఎన్.సత్తి రెడ్డి (కస్టమ్స్), కె.సూర్యనారాయణ రెడ్డి, డి.సురేష్ కుమార్ రెడ్డి, ఎమ్.అబ్బాయి రెడ్డి, టి.ఆదిరెడ్డి, ఎస్.రాంబాబు రెడ్డి, ఓ.రాజ్ కుమార్ రెడ్డి, ఎన్.సత్యవెంకట గణేష్ రెడ్డి, ఎస్.బులి వెంకటరెడ్డి, కె.వెంకట సుబ్బిరెడ్డి, ఎం .గణేష్ రెడ్డి, ఎన్.త్రినాధ రెడ్డి, సిహెచ్. రవీంద్రారెడ్డి, జి.దుర్గాప్రసాద్ రెడ్డి, ఎన్.సత్తిరెడ్డి, కె.మునిరెడ్డి, ఎం.చైతన్య కృష్ణారెడ్డి, ఎన్.గంగారెడ్డి, ఎస్.రాంబాబు రెడ్డి, ఎం.మునిరెడ్డి, కె.కృష్ణారెడ్డి, నగర ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌కు 40 టీములు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 15వ తేదీ నుండి కాకినాడ డిఎస్ఏ మైదానంలో జరిగే 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌లో 18 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలు, 11 ప్రాంతీయ క్రీడా మండళ్ల నుండి 40 టీములు పాల్గొంటున్నాయని టోర్నమెంట్ చీఫ్ కోఆర్డినేటర్, డిఎస్డిఓ బి.శ్రీనివాస కుమార్ తెలిపారు.

ఇందులో 33 పురుష టీములు, 7 మహిళల టీములు పోటీపడనున్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం 538 మంది పురుష క్రీడాకారులు, 205 మంది మహిళా క్రీడాకారులు, వారితో పాటు 70 మంది కోచ్ లు, మేనేజర్లు ఈవెంట్‌లో పాల్గొంటున్నారని తెలిపారు.హర్యానా, చత్తీస్ఘడ్, న్యూఢిల్లీ, మధ్యప్రదేశ్, కేరళలతో పాటు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల నుండి స్త్రీ, పురుష టీములు రెండూ పాల్గొంటుండగా, మిగిలిన ప్రాంతాల నుండి పురుష టీములు మాత్రమే పాల్గొంటున్నాయని తెలియజేశారు. వీరందరికి అవసరమైన వసతి, రవాణా, ఆహార ఏర్పాట్లను చేపట్టామన్నారు.

## పారిశుధ్య పనుల తనిఖీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన బుధవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా కాకినాడ మెయిన్ రోడ్ లోని టౌన్ హాల్, రామాలయం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు.

పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వెహికల్ యార్డుకు వెళ్లి వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం,
13 ఫిబ్రవరి 2025


# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎ.పి.ట్రాన్స్‌కో ప్రధానమైన 132 కె.వి.రాయవరం – పిఠాపురం మరియు 132 కె.వి. పెద్దాపురం – పాయకరావుపేట లైను మార్పు చేయుటలో భాగంగా 13వ తేది ఉదయం వడ్లమూరు, చివర రాగంపేట, కట్టమూరు అగ్రికల్చర్ లోడ్స్‌లలో కొన్ని ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుననని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించకపోతే శాఖపరమైన చర్యలు -ఎంపీడీవో



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అధికారులు బాధ్యతాయు తంగా విధులు నిర్వహించకపోతే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ యాదగిరే శ్వరరావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని కింద్రసచివాల యంను ఆయన ఆకస్మికంగా విజిట్ చేసి రికార్డులను పరిశీలించారు. కొంతమంది సచివాలయం ఉద్యోగులు సచివాలయం మూవ్మెంట్ రిజిస్టర్ లో మూవ్మెంట్ నమోదు చేయకుండా ఫీల్డ్‌కి వెళ్లడం పై పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామం లో ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ పరిశీలించి ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుతగు సూచనలు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# మా భూములుకు న్యాయం చేయండి

– తమ్మవరం రైతులు ఆందోళన



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తమ్మవరం గ్రామానికి చెందిన రైతులు భూముల కోసం రోడ్డెక్కారు. బుధవారం తమ్మవరం గ్రామ పంచాయతీ వద్ద రైతులు ఏపిఐఐసి పరిధిలో తమకు సంబంధించిన భూములు తిరిగి ఇచ్చేయాలంటూ ఆందోళన చేశారు. గత 28 సంవత్సరాలుగా మా భూములు మాకు ఇవ్వాలంటూ మారిన నేతల వద్ద మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకపోయిందన్నారు. భూములు తమవే అయినా ఏపిఐఐసి పరిధిలో ఉండటం వలన క్రయ విక్రయాలు లేకపోవడంతో భూయజమానుల పిల్లల పెళ్ళిళ్లు చేసుకోవడానికి ముందుకు రావడం లేదని ఆవేదన చెందుచున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గొల్లపల్లి సత్తిరాజు మాట్లాడుతూ 1996కు ముందు 524 ఎకరాలు స్వచ్ఛందంగా ఏపీఐఐసికి ఇచ్చామని, అప్పట్లో ఆర్థిక అభివృద్ధి కోసం, గ్రామంలో ఉన్న యువకులకు ఉద్యోగ కల్పన కల్పిస్తారని ఆశించి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తరువాత గ్రామంలో చదుకున్న యువతికి ఉపాధి కల్పించిన దాఖలాలు లేవన్నారు. తిరిగి 1996లో 297 ఎకరాల పంట భూమిని ఏపీఐఐసికి పరిధిలోకి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినా రైతులు ఎవరూ సుముఖంగా లేరని అయినా బలవంతంగా నామ మాత్రపు రేటును ఇచ్చి లాక్కోవడానికి ప్రయత్నించినా రైతులు ఎవ్వరూ ముందుకు రాలేదన్నారు. అనేక పర్యాయాలు ఎమ్మెల్యేల సహకారంతో రాష్ట్ర ఏపిఐఐసి కమీషనర్ వద్దకు, వెళ్ళి ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిందన్నారు. వచ్చిన నాయకులంతా ఏపిఐఐసి భూములు సమస్య పరిష్కారం కోసం హామీలు ఇచ్చి తమకు ఓటు బ్యాంకుగా వాడుకున్నారే కానీ ఎవ్వరి వలన తమకు న్యాయం జరగలేదన్నారు. 2008వరకు తమ భూములకు నష్ట పరిహారం రావడం, పన్నులు కట్టించుకోవడం జరిగిందని, ఆ తరువాత కొనుగోలు, అమ్మకాలు నిలిచిపోయాయన్నారు. దీంతో కట్నకానుకుల క్రింద పసుపు, కుంకుమ రిజిస్ట్రేషన్‌లు జరగడం మానేసాయన్నారు. నిషేధిత జాబితాలోకి తమ భూములను చేర్చడంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. కూతురుకు కట్నం క్రింద ఇవ్వలేక, కొడుకు వ్యాపారానికి కొదువ పెట్టుకోలేక ఆస్తి ఉన్నా లేనట్టే బతుకుచున్నామన్నారు. ఇది ఏ ఒక్కరి బాధో కాదు.. సుమారు రెండు వందల మంది రైతుల ఆవేదనతో ముడిపడి ఉందన్నారు. ఈ భూములు ఏదో విధంగా ఏపిఐఐసి లాక్కొంటే ఊరంతా ఖాళీ చేయించేసి స్మశానంగా చేయాలను కుంటోందని మాజీ సర్పంచ్ సత్తిరాజు ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే మూడు తరాలు మారాయని, తరాల సంతానం పెరుగుతున్నా ఆస్తి అలాగే ఉందన్నారు. కోట్లాది రూపాయిలు విలువ చేసే భూములు నామ మాత్రపు రేటు చెల్లించి రైతులకు నష్టం కల్పించడం ఎంత వరకు సమంజసమన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రామానికి వచ్చినప్పుడు ఏపిఐఐసి భూములు తిరిగి రైతులకు ఇచ్చి వాల తలరాతలు మారుస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన కానీ, అప్పటి స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కానీ పట్టించుకోలేదన్నారు. గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపిఐఐసి భూములు విషయంలో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ నేతృత్వంలో తమ్మవరం రైతులు కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. లేదంటే రైతులు సమస్యలు తీరే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సుమారు 100మంది రైతులు వరకు పాల్గొని తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, జనసేన గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గొల్లపల్లి వెంకటరమణ, గొల్లపల్లి త్రిమూర్తులు, టిడిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ సత్తానందం, పాపారావు, గొల్లపల్లి బాబి, వీర నాగేశ్వరరావు సిహెచ్ రాజు, సత్యనారాయణ కూటమి నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల నమోదుకు సర్వే -కమిషనర్ శ్రీవిద్య



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణంలో సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు డేటా సేకరణ నిమిత్తం సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే జరుపుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య తెలిపారు. బుధవారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బందికి మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఎంఎస్ఎంఎపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చిన్న మరియు మధ్యతర పరిశ్రమల ద్వారా భారత దేశంలో స్థూల జాతీయోత్పత్తి ప్రధాన పాత్ర వహిస్తుందని వీటిపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సుమారు 50 కోట్ల పెట్టుబడువరకు నిర్వహిస్తున్న పరిశ్రమల డేటా సేకరణ నిమిత్తం యాప్ ద్వారా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ట్రాన్స్కో ద్వారా కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ పరిశీలించగా 2450 ఉన్నట్లు తెలిపారు . దీంట్లో ఎప్పటి వరకు 1044 సూక్ష్మ చిన్న మరియు మధ్యతరత పరిశ్రమలను గుర్తించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమలకు ఆర్థికంగా చేసిన అందించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త సహకారంతో ఈ పరిశ్రమ లు ప్రోత్సహించడానికి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత సర్వే జరుగుతుందని ఈ సర్వే 15 రోజుల్లో పూర్తి చేయాలని సచివాల సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు లో వీటిని ఆర్థికంగా నిలవడానికి ఈ పరిశ్రమలు కావలసిన ఆర్థికంగా చేయూత మరియు స్కిల్ డెవలప్మెంట్ మొదలగు విభాగాల్లో ప్రాధాన్యని పరిశ్రమలు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని తెలిపారు. ప్రభుత్వం అందించిన యాప్ ద్వారా ఈ పరిశ్రమలు డేటాను అప్లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మునిసిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు పరిశీలన



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం ఆనూరు గ్రామ సచివాలయంలో బుధవారం ఎంపిడిఓ డి.శ్రీలలిత, సచివాలయంను పరిశీలించి గ్రామ సచివాలయ సిబ్బందితో సర్వేల ప్రగతి, బయోమెట్రిక్ హాజరు సమీక్ష చేసి అనంతరం అంగన్‌వాడీ కిచెన్ గార్డ్‌ను పరిశీలించడం జరిగింది. అలాగే అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ భవనం మరియు పంచాయతీ భవనంలో పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నరసింహమూర్తి, సచివాలయ సిబ్బంది, హార్టికల్చర్ అసిస్టెంట్ చంద్రరావు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు ఆమె వెంట ఉన్నారు.

# జెఇఇ మెయిన్-2025లో 99.90 పర్సంటైల్ పైన 10 మంది విద్యార్థులు

– 99.00 పర్సంటైల్ పైన సాధించిన 47 మంది విద్యార్థులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఇఇ మెయిన్ (జనవరి)–2025 ఫలితాలలో ఆలిండియా బెస్ట్ పర్సంటైల్‌లతో ఆదిత్య జాతీయస్థాయి ఫలితాలలో సుస్థిర స్థానాన్ని కొనసాగిస్తోంది. ఛైర్మెన్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ ఈ విజయం మా పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్‌కి నిలువుటద్దం వంటిది అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ ఎన్.కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ సుభ శ్రీవల్లి ఆత్రేయి 99.97, పి.ఆదిత్య అభిషేక్ 99.97, జి.ఎస్.ఆర్.శశాంక్ 99.96, టి.సాత్విక్ మరియు జి.ఇనేష్ 99.94, వై.వెజిత్ 99.93, వై.వి.ఎస్.చక్ర పవన్ 99.92, ఎం.జయచంద్ర, కె.పర్ణికసాయి మరియు జి.లోషిణి 99.91 పర్సంటైల్‌ను సాధించారని మరియు 47 మంది విద్యార్థులు 99.00 పర్సంటైల్ పైన సాధించి, జెయియి మెయిన్–2025 (జనవరి) లో అత్యుత్తమ ప్రతిభను కనపర్చారు అని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జెఇఇ (మెయిన్) లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. మా మీద విశ్వాసంతో తమ పిల్లలను మావద్ద చేర్పించిన తల్లిదండ్రుల ఆశలు సఫలీకృతం చేయగలిగామని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్.లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.శృతి, డైరక్టర్ ఎన్.సుగుణ, కోఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి. రాఘవరెడ్డి,ఎస్.పి. గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ జె.మెయిన,పి.సత్యనారాయణ రెడ్డి,ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

## ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు పరిశీలించిన ఏఓ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, కావున ప్రతీ రైతు రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు చేయించుకోవాలని, అగ్రికల్చర్ అధికారి కె.సంజయ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం పెద్దాపురం వ్యవసాయ కార్యాలయము నందు గల రైతు సేవా కేంద్రం నందు ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి గల ప్రతీ రైతు రైతు సేవా కేంద్రం వద్ద పేరు, ఊరు. ఆధార్ నెం, పట్టాదారు పాస్‌బుక్, జెరాక్స్, ఆధార్‌కి లింక్ అయిన ఫోన్ నెంబర్, వివరాలు వ్యవసాయ సహాయకులకు అందించాలని, నమోదు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే విశిష్ఠ గుర్తింపు సంఖ్య వస్తుందని, ఆయన తెలిపారు. ఈ సంఖ్య ఉన్న రైతులకు ప్రభుత్వం అందించు పథకాలు, పంట నష్ట పరిహారం, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, వ్యవసాయ పరికరాల రాయితీలు, తదితర అందజేయడం జరుగుతుందని, ఈ నెల 28 లోపు భూమి గల ప్రతీ రైతు ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని ఏఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఇఓలు ప్రసాద్, రాగ స్రవంతి, విఏఏ విష్ణు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఛండీహోమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు.

వేదపండితులు బంగారు, వెండి పుష్పాలతో పూజా, అర్చన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్‌ని సత్కరించిన వాసంశెట్టి సత్యం




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మంగళవారం ప్రకటించిన జెఈఈ ఎంట్రన్స్ పరీక్షల్లో మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి రామచంద్రపురం పట్టణంలో అగ్రగామిగా నిలవడంతో పాటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. దేగల శ్రీ అంజి 97.22, బల్ల జస్వంత్ 93.07, డి.నీరజ 88.88, పి.భారతి 88.31, జి.వి.సాయిదుర్గా 86.36, జి.భవాని 86.26, పి.కె.ఎస్. ఉదయ్ 85.75, ఎ. వివేక్ సత్య సాయి 82.11 పర్సెంటైల్ సాధించారని తెలిపారు. వీరితో 70 పర్సంటైల్ పైన మరో నలుగురు విద్యార్థులు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం జరిగిన అభినందన సభలో విజేతలను కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో అత్యున్నత జాతీయస్థాయి ర్యాంకులు సాధిస్తున్న మోడరన్ విద్యార్థులు నియోజకవర్గ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి ఘనత సాధించిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా లయన్ జి.వి.రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థుల సమాహారమైన తమ మోడరన్ జూనియర్ కాలేజీలో ఇటువంటి అత్యుత్తమ స్థాయి పర్సంటైల్ సాధించడం ఆనందదాయకం అన్నారు. ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ 90 పర్సంటైల్ దాటి ఇద్దరు, 85 పర్సంటైల్ దాటి ఎనిమిది మంది, మొత్తం మీద 70 పర్సంటైల్ దాటి 14 మంది సాధించి జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ఏప్రిల్ నుంచి ప్రారంభం కాబోయే జెఈఈ రెండో సెషన్‌కి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న సంస్థగా తల్లిదండ్రులు, విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు తమ సంస్థను అభివర్ణించడం తమకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.

# రీ-సర్వే ప్రక్రియ పరిశీలన

– క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో రీ–సర్వే ప్రక్రియను బుధవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి గ్రామంలోని రెవెన్యూ రీ–సర్వే పనులను పరిశీలించారు. దీనిలో భాగంగా రీ–సర్వే బృందాలతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు క్షేత్ర స్థాయిలో భూ రీ–సర్వే ప్రక్రియను నేరుగా పరిశీలించడం జరిగింది. రీ–సర్వే సమయంలో అధికారులకు అవసరమైన మార్గదర్శకాలను అందించి, పనులను పారదర్శంగా సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా రైతులుతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. రీ–సర్వే ప్రక్రియ ద్వారా భూ సంబంధిత రికార్డులను సరిదిద్దడం, భూ యాజమాన్య వివరాలను స్పష్టత చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట రీ–సర్వే డిటి దుర్గాభవాని, వీఆర్వోలు కిరణ్, ప్రసాద్, వెంకటలక్ష్మీ, పలువురు వీఆర్వోలు, రైతులు, పాల్గొన్నారు.

# రాజశేఖర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి




– నాయీ బ్రాహ్మణులకు రుణాలు అందించాలి

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య పట్టణ అధ్యక్షులు పొన్నాడ రమణ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణను మర్యాద పూర్వకంగా కలవడం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బీసీ సబ్సిడీ ఋణాలపై ప్రభుత్వం నుండి వచ్చిన విధి విధానాల గురించి కార్యనిర్వహణాధికారి బీసీ కార్పొరేషన్ కార్యాలయ అధికారులను కలసి ఋణాల మంజూరు విషయమై వివరాలు అడిగి సేకరించినట్లు చెప్పారు. దానికి అధికారులు తెలుపుతూ ఎమ్మెల్సి ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా మార్చి 8 వ తేదీ వరకు నిషేధాజ్ఞలు ఉన్నాయని, మన జిల్లాలకు రుణాల కొరకు దరఖాస్తు చేసే అవకాశం లేనందున విధి విధానాలు మాకు అందుబాటులో లేవని, విధి విధానాలు వచ్చిన వెంటనే మీకు తెలియ జేస్తామని తెలిపారన్నారు. సామాజిక మాధ్యమాలలో హల్చల్ చేసే సందేశాలలో మా సామాజిక వర్గానికి ఉపయోగపడే ఋణ సదుపాయం వివరాలు అందుబాటులో ఉన్నట్లు లేదు కావున మా సెలూన్ షాపులు ఆధునీకరణ కోసం గాని, బ్యాండ్ సంగీత వాయిద్య కళాకారుల పరికరాలు కొనుగోలు చేసుకొని వారు నైపుణ్యం మెరుగు పరచుకోవడానికి గాని అవకాశాలు ఉండేటట్లు విధివిధానాలు రూపొందించాలని, వాటిని ప్రభుత్వానికి నివేదించి మార్చి 8వ తేదీ తరువాత ఋణ మంజూరు చేయించే భాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్సి అభ్యర్థి రాజశేఖరం ను వారు కోరారు.

ఈ సందర్భంగా ఎ పి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ పప్పు దుర్గా రమేష్ ను తాము కలవగా ఆయన, దుర్గారమేష్, కోకన్వీనర్ సుందరపల్లి గోపాలకృష్ణలు మాట్లాడుతూ సామర్లకోట పట్టణం లో ఉన్న బీసీ కులాల వారినందరినీ కలుపుకుని ఎమ్మెల్సి ఎన్నికలలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి విజయానికి కృషి చేసి మనమందరం ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. అదేవిధంగా సామర్లకోట పట్టణ నాయిబ్రాహ్మణ సమాఖ్య విస్తరణ , మండల సమావేశం విధి విధానాలు రూపకల్పన కోసం చర్చించడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ ఉపాధ్యక్షులు వెదురుపాక సూర్య ప్రకాశ రావు , పట్టణ కార్యదర్శి వెదురుపాక శివ , కార్యవర్గ సభ్యులు వెదురుపాక దుర్గ, యండమూరి ముసలయ్య , సవరపు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పట్టభద్రుల ఓట్లను అభ్యర్థించిన కూటమి నాయకులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో స్థానిక కూటమి నాయకులు బుధవారం పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి కూటమి బలపరిచిన పేరా బత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల 27న పట్టభద్రులఎమ్మెల్సీఎన్నికలు జరుగునున్ననేపద్యంలో రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యులుమిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగిలో పట్టభద్రుల ఓటర్లను కలసి తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేయాలని అభ్యర్దులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంఛార్జి, ఎమ్మెల్సీ బూత్ ఇంఛార్జి ముప్పన కేశవ్, శరభవరం మాజీసర్పంచ్ లోతా లక్ష్మణరావు,జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి పల్లా ఈశ్వర్ అప్పారావు,బూత్ ఇంఛార్జిలు బలభద్రపు రాజుబాబు ,వెచ్చం లోవరాజు, చెక్కా లోవరాజు ఉన్నారు.

## శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హూమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం క్షేత్ర పాలకురాలైన శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యంగిర హెూమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైదిక కమిటీ సభ్యులు పురోహితులు అర్చకుల ఆధ్వర్యంలో జరిపించే ప్రత్యంగిరా హెూమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సుదీర్ఘంగా రెండు గంటలపాటు నిర్వహించారు. పూజలో అన్ని రకాల పండ్లు పూజాద్రవ్యాలు కలిపి మూటగట్టి పూర్ణాహుతితో అగ్నిదేవునికి సమర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర సుబ్బారావు దంపతులు, దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి నెల్లూరు వాస్తవ్యులు బాలకృష్ణారెడ్డి, శైలజ దంపతులు రూ.1,00,116లు విరాళంగా దేవస్థానం ఈవో వి.సుబ్బారావుకు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ఫిబ్రవరి 12 తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

# భూమిగల ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య

**– ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో ప్రయోజనాలెన్నో...**

**– పిఠాపురం వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను కేటాయించడం జరుగుతుందని పిఠాపురం వ్యవసాయ శాఖ సంచాలకులు పి. స్వాతి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ గుర్తింపు సంఖ్య ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ముఖ్య ఉద్దేశ్యమని, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమమన్నారు.

**– గుర్తింపు సంఖ్యతో ప్రయోజనాలెన్నో...**ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందని, భూ ఆధారిత పథకాలైన



పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుందన్నారు. సత్వర పరిహారం అందించుటకు, నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుందన్నారు.

**– రైతు గుర్తింపు సంఖ్య నమోదు విధానం ..** రైతు గుర్తింపు సంఖ్యను పొందగోరు రైతులు 1) ఆధార్ నెంబర్, 2)ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ 3) భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఫిబ్రవరి నెలాఖరులోపు పిఠాపురం సబ్ డివిజన్ పరిధిలో గల రైతులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరుతున్నామన్నారు.

## వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో విజేతలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను సత్యానం దరావు అభినందించారు అలాగే ఈ పోటీలు నిర్వహించిన సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పడాల కొండారెడ్డి, చిన్న కె.వి., సిద్దిరెడ్డి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, వెలగల శ్రీనివాస్ రెడ్డి,నందం సత్యనారాయణ పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య పరీక్షలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాలలో ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. దీనిలో భాగంగా పీహెచ్సీ పరిధిలో ఉన్న కానూరు అగ్రహారం, పరిధిలో ఉన్న ఇతర గ్రామాలలో ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నామని కానూరు పిఎస్సి వైద్యులు డాక్టర్ హేమరాజు డాక్టర్ తేజశ్రీలు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్కరిని వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొవటం జరుగుతుంది. 9 గ్రామాలలో 20 టీంలు సర్వేలో పాల్గొన్నారు. ఒక ప్రథమ చికిత్స కేంద్రం కానూరు అగ్రహారంలో ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కే.హేమరాజు, డాక్టర్ పి. తేజశ్రీ, సూపెర్వై సర్స్ సి హెచ్ ఓ.కే.జయమణి, యమ్ పి హెచ్ ఈ ఓ.సత్యేంద్రకుమార్,యమ్పి హెచ్యస్.నాగేశ్వరావు,యమ్పి హెచ్ యస్ యఫ్.విజయలక్ష్మి, ఏ ఎన్.ఎం లు, యమ్ యల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## నేటినుండి పీసా గ్రామ శిక్షణ తరగతులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పీసా గ్రామ సభలు శిక్షణా తరగతులు రంపచోడవరం మండలం పరిధిలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో 49 పీసా గ్రామాలను గుర్తించడం జరిగిందని రంపచోడవరం ఎంపీడీవో సుండం శ్రీనివాసు దొర బుధవారం తెలిపారు. ఆయా గ్రామాలలో ఉన్నటు వంటి సర్పంచులకు, ఎంపీటీసీలకు, వార్డు మెంబర్లకు, పీసా గ్రామ ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు, గ్రామ సమైక్య సంఘం లీడర్లకు ఈనెల 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు రోజుకి రెండు బ్యాచ్‌లకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్‌కు 100 మంది చొప్పున రెండు బ్యాచ్‌లకు 200 మంది మొత్తం 1500 మంది సభ్యులకు శిక్షణా తరగతులు రోజువారీగా రంపచోడవరం మండల ప్రజా పరిషత్ హాలులో మండల రిసోర్స్ సెంటర్ వద్ద శిక్షణా తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ తరగతు లకు ఎంపీడీవో, ఈవోపీఆర్డి కోర్స్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో శ్రీనివాస దొర విజ్ఞప్తి చేశారు.కోడి మాంసం, గుడ్లు అమ్మకాలపై నిషేధం ..బర్డ్స్ ఫ్లూ కారణంగా కోళ్ళు, కోడి మాంసం గుడ్లు అమ్మకాలపై నిషేధం విధించడం జరిగిందని రంపచోడవరం ఎంపీడీవో సుండం శ్రీనివాస్ దొర బుధవారం పేర్కొన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వ్యాపారులు ఎవరు కోళ్లు, కోడి మాంసం, గుడ్లు అమ్మకాలు సాగించకూడదని ఆయన సూచించారు. ప్రజలు కోడి మాంసం కొనుగోలు చేయవద్దని సూచించారు.

## విధులలోకి చేరిన ఎంపీడీవో కృష్ణమోహన్



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అనారోగ్య కారణంతో కొన్ని రోజులుగా సెలవులో ఉన్న అల్లవరం ఎంపీడీవో బి.కృష్ణమోహన్ బుధవారం తిరిగి విధుల్లో చేరారు. అల్లవరం మండలాన్ని అన్ని విధాలుగా అగ్రపథంలో నిలిపేలా పనిచేస్తున్న కృష్ణమోహన్‌ను అల్లవరం మండలం ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. మండల ఎంపీడీవో కృష్ణమోహన్ తిరిగి బాధ్యతలు స్వీకరించడంపై పలువురు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## వృద్ధుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ ఎంతో ముఖ్యం

**– పట్టణ నిరాశ్రయుల వసతి గృహ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ బుధవారం స్థానిక పత్తేబాద్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహం లోని వృద్ధులకు అందిస్తున్న వసతులపై వివరాలు తెలుసుకున్నారు.వసతిగృహ పరిసర ప్రాంతాలలోని డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని, వృద్ధుల ఆరోగ్య విషయంలో పరిశుభ్రత ఎంతో ముఖ్యమని సూచించారు.

వసతిగృహంలోని వారితో మాట్లాడుతూ నిరాధారణకు గురైన వృద్ధులకు వారి పిల్లల నుండి భరణి ఇప్పించడం జరుగుతుందని ,పిల్లల పేర్లు రాసిన ఆస్తులను ఏమైనా ఉన్నా తిరిగి వెనక్కి తీసుకోవచ్చుని,ఇటువంటి సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఉచిత న్యాయ సలహాలకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయొచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో వసతి గృహ మేనేజర్ తుమ్మలపల్లి అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి గ్రామంలో ఎంపీపీ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి తో కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కే. సునీతపరిశీలించడంజరిగింది.పోలింగ్ జరిగే రోజున ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల పరిశీలకులు కే. సునీత సూచించారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నందున, సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఓటర్ స్లిప్స్ జారీ, ఇతర పోలింగ్ సామగ్రిని ముందస్తుగా తరలించేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ బూత్ ను పరిశీలించి సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 27 వ తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను వివరించడం జరిగింది. తూర్పు గోదావరి జిల్లా కు చెందిన సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 పోలింగ్ కేంద్రాలను, 10 యాక్సెలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. సార్వత్రిక ఎన్నికల మార్గదర్శకాలు ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ పర్యటన లో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, పెరవలి తహసిల్దార్ డి అచ్యుత కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భూహక్కు దారుల అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తాం

**– జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రీ సర్వే ప్రక్రియలో భాగంగా భూహక్కు దారుల అర్జీలను త్వరితగతిన పరిష్కరించి, సంబంధించిన ధృవ పత్రాలను అందచెయ్యడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియచేశారు. బుధవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో కొవ్వూరు మండలం కు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు సరిచేసిన ధ్రువ పత్రాలను అందచెయ్యడం జరిగింది.

ఈ సందర్భంగా జేసీ చిన్న రాముడు మాట్లాడుతూ, అర్జీ దారులు సంతృప్తి చెందేలా రెవిన్యూ, సర్వే కి సంబంధించిన వివరాలు సరిచేసి, వ్యక్తిగతంగా అందచేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వొస్తున్న అర్జీలలో 90 శాతం పైగా రెవిన్యూ అనుబంధ అర్జీలు ఉండడం జరుగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి దిశా నిర్దేశంలో అర్జీల పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు కొవ్వూరు మండలం లో వొచ్చిన సమస్యలను పరిష్కారం చేసినట్లు తెలిపారు. ఎల్పీ నంబర్, విస్తీర్ణం, సర్వే నంబర్ , కొరిలేషన్ వివరాలు, పోర్టింగ్ , పట్టా , రెగ్యులర్ ఖాతా మార్పు తదితర వివరాలను సరిచేసి, వాటి వివరాలు ఆన్లైన్ లో నమోదు చెయ్యడం జరిగిందని తెలిపారు. అర్జీ దారులు సమస్య పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం చొరవను స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొవ్వూరు తహసీల్దార్ ఎం. దుర్గా ప్రసాద్, ఇతర సిబ్బంది, అర్జీ దారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కే.సునీత



**పెరవలి, మేజర్ న్యూస్ :** బుధవారం సాయంత్రం పెరవలి మండలం పెరవలి గ్రామంలో ఎంపీపీ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతితో కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కే.సునీత పరిశీలించడం జరిగింది. పోలింగ్ జరిగే రోజున ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల పరిశీలకులు కే. సునీత సూచించారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నందున, సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఓటర్ స్లిప్స్ జారీ, ఇతర పోలింగ్ సామగ్రిని ముందస్తుగా తరలించేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ బూత్ ను పరిశీలించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 27 వ తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను వివరించడం జరిగింది. తూర్పు గోదావరి జిల్లా కు చెందిన సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 పోలింగ్ కేంద్రాలను, 10 యాక్సెలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. సార్వత్రిక ఎన్నికల మార్గదర్శకాలు ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, పెరవలి తహసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజపూడి-మన్యంవారిపాలెం రోడ్డు పరిశీలించిన జనసేన జగ్గంపేట ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :**జగ్గంపేట మండలంలో రాజపూడి నుండి మన్యవారిపాలెం వెళ్లే రోడ్డును బుధవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. ఈ రహదారి అధ్వానంగా తయారవడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్న పూర్తి చేయకపోవడంపై ఆయా గ్రామస్తులు ఈ విషయాన్ని జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన పరిశీలించడం జరిగింది. ఈ రోడ్డు పనులను మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా రాళ్లు లేచిపోవడంతో ఆ రహదారిపై ప్రయాణించడానికి నానా అవస్థలు పడుతున్నామని ఆ గ్రామస్తులు తుమ్మలపల్లి రమేష్ ముందు వాపోయారు. దీనిపై తుమ్మలపల్లి రమేష్ వెంటనే పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. తక్షణం మండల స్థాయి అధికారులు ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండికోట శ్రీను, మారోతి సూర్యచంద్రం, కానాటి శ్రీను, అప్పన్న, బొడ్డు అప్పలరాజు, మొగులు ఏసు, నెమ్మది నరసింహ మూర్తి, కంద్రపు ప్రసాద్, నక్క వెంకన్న, గొంతున రాంబాబు మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మొదటి గంటలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంటలో చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడగలమని జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివకిశోర్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగముగా ఉప రవాణా కమిషనరు వారి కార్యాలయములో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదానం శిభిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంట సమయం చాలా ముఖ్యమైనదని,దీనిని గోల్డెన్ అవర్ అంటారన్నారు.

ఇటీవల కైకలూరులో ఆటో డ్రైవర్ తన భార్యాపిల్లలను కొత్త ఆటో నుంచి దింపేసి, రహదారి ప్రమాద క్షతగాత్రులను తన ఆటోలో ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను రక్షించగలిగారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మైనర్లకు మోటారు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారి తల్లితండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ రక్త దాన శిభిరం ద్వారా రక్తాన్ని దానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు.తదనంతరము డీటీసీ కార్యాలము ఆవరణ ములో ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్, ఆర్టీవోలు కె.ఎస్.ఎం .వి.కృష్ణారావు, ఎండి, మదానీ,డిఎస్పీ శ్రావణ్ కుమార్,ఏలూరు రూరల్, ఎస్.బి. సీఐలుతో కలిసి అయన మొక్కలను నాటారు. ఈ రక్త దాన శిబిరంలో 20మందికి పైగా రక్తాన్ని అందివ్వగా,వారితో పాటుగా జంగారెడ్డిగూడెం ఆర్టీఓ ఎండి, మదానీ,ఏలూరు కార్యాలయ సిబ్బంది రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ పీఆర్వో శ్రీనివాస్ ఆధ్వర్యములో విద్యాధికారి, ఆరుగురుసభ్యులతోకూడిన వైద్య బృందం సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమములో పరిపాలన అధికారులు ఎం.రాము, ఎం. ఆనంద్ కుమార్, వాహన తనిఖీ అధికారులు ఎస్.డి. విఠల్, ఎండి. జమీర్, అజ్మీరా బద్దు, కళ్యాణి, నరేంద్ర బాబు, ప్రజ్ఞ, పాల్గొన్నారు.

## కోళ్ల నుంచి బర్డ్ ఫ్లూ వ్యాధి ఎవరికి సోకలేదు

**– పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు తాతయ్య**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గంలో కోళ్ల నుంచి బర్డ్ ఫ్లూ వ్యాధి ఎవరికి సోకలేదని జగ్గంపేట పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కే తాతయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలో మాత్రమే అధికారికంగా దీన్ని నిర్ధారించామన్నారు. ఇప్పటివరకు కాకినాడ జిల్లాలో ఎక్కడా కేసు నమోదు కాలేదని చెప్పారు. దీనిపై పశుసంవర్ధక శాఖలో పశు వైద్యులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థ నందు ఉద్యోగ అవకాశాలు

IIFL samasta

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ నందు కస్టమర్ రిలేషన్షిప్ ఆఫీసర్, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేయుటకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐఐఎఫ్ఎల్ రాజమండ్రి డివిజనల్ అధికారి బూర్ల రామకృష్ణరాజు మరియు తుని ఏరియా మేనేజర్ రౌతు ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని, ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో (రెజ్యూమ్, ఆధార్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో... ఈనెల15వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పిఠాపురం స్థానిక జగ్గయ్య చెరువు సాయిబాబా గుడి ఎదురుగా గల వెంచర్ నందు గల బ్రాంచ్ ఆఫీస్ లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు "9182318880," 90148 58484" నంబర్లలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటలలోపు సంప్రదించాలని సూచించారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు మహిళలు అరెస్టు



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి మండలంలో పంతంగుల గూడెం గ్రామంలో బెల్టు షాపులపై పోలీ సులు దాడులు చేపట్టారు.ఈ దాడిలో గ్రామానికి చెందిన ధారావత్తు శిరీష నుంచి 10క్వార్టర్ మద్యం సీసాలు యంట్రపాటి సునీత నుంచి 6 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.